# ఆకట్టుకున్న నిఖితా ఏకపాత్రాభినయం




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



స్టేట్ రౌండప్
STATE ROUNDUP

మంగళవారం 2, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10




## గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి
# పనులను వేగవంతగా పూర్తి చేయాలి

- -గ్లోబల్ సమ్మిట్ కు అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి
- - ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన
- - ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక
- - రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్

మహేశ్వరం, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పూర్తి కానీ పనులను వేగవంతగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్ లతో కలిసి అన్ని విభాగాల హెచ్ ఓ డి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని,

వివరాలు 9లో..

## దళారులను నమ్మి ప్రభుత్వ భూములు
# కొని మోసపోవద్దు

- -ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు
- - శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్
- - తొండపల్లిలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు పరిశీలించిన తహసిల్దార్ రవీందర్ దత్

వివరాలు 4లో..



# శామీర్ పేట్ పోలీస్‌స్టేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

వివరాలు 5లో..




## మంచినీటి పనులను పూర్తి చేయండి

వివరాలు 5లో..



## జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

వివరాలు 6లో..



# జర్నలిస్టుల సంక్షేమమే టియుడబ్ల్యూజే ప్రధాన లక్ష్యం

## ప్రెస్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసిన జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్



**శామీర్ పేట్, డిసెంబర్ 01,(ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే యూనియన్ ప్రధాన లక్ష్యమని టియూడబ్ల్యూజే యూనియన్ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డిలు అన్నారు. సోమవారం శామీర్ పేట్ మండల కేంద్రంలో ప్రింట్ మీడియా సభ్యులకు టియుడబ్ల్యూజే గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టియుడబ్ల్యూజే యూనియన్ లో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఆదరణ లభిస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండలం ప్రింట్ మీడియా అధ్యక్షుడు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, కోశాధికారి గిరిప్రసాద్, ముఖ్య సలహాదారులు దేశం కృష్ణ గౌడ్, నరసింహారావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, శ్రవణ్ కుమార్, యాదగిరి (చిన్న), సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మసాని గూడ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన బద్రి అర్చన ప్రభుగౌడ్.

## హాజరైన అభిమానులు, శ్రేయోభిలాషులు



**శంకర్ పల్లి, డిసెంబర్01(ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల పరిధిలోని మసాని గూడ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బద్రి అర్చన ప్రభు గౌడ్ సోమవారం రోజు కొత్తపల్లి క్లస్టర్ లో నామినేషన్ వేయడం జరిగింది. ఈ నెల 14వ తేదీన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో మసాని గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బద్రి అర్చన ప్రభు గౌడ్, వార్డు మెంబర్స్ గా పట్లోళ్ల భూలక్ష్మమ్మ, అవిశల చంద్ర శేఖర్, అవిశల శ్రీనివాస్, మన్నెగూడెం మాధవి వేణు గోపాల్, కొత్తపల్లి మహేష్ బాబు, మన్నెగూడెం రాజు, పెద్దోళ్ల రాజు, పల్లె లత నర్సిములు గౌడ్ లు నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రీమెచ్యూర్ డే అవగాహన సదస్సు

## బసంత్ సాహ్నీ హాస్పిటల్ నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న తల్లిదండ్రులు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 01.(ప్రజాజ్యోతి)** : ప్రపంచ ప్రీమెచ్యూర్ డే సందర్భంగా వెస్ట్ మారేడుపల్లిలోని బసంత్ సాహ్నీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కుటుంబ సభ్యులు దీపికా సాహ్నీ, అభిమన్యు, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మాజీ డైరెక్టర్ డాక్టర్ గిరిజా కృష్ణన్, నియోనాటాలజిస్ట్ డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ మంజు, డాక్టర్ మానస్ కుమార్, విజయ, లక్ష్మి, సారధి, డాక్టర్ మానసరెడ్డి తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 40 మంది నెలలు నిండకముందే జన్మించిన శిశువుల తల్లిదండ్రులు హాజరై, వైద్యుల నుంచి ప్రత్యేక కౌన్సిలింగ్ పొందారు. ప్రీమెచ్యూర్ శిశువుల సంరక్షణ, పోషణ, భవిష్యత్ ఆరోగ్య జాగ్రత్తలపై తల్లిదండ్రులకు విపులంగా అవగాహన కల్పించినట్లు వైద్యులు తెలిపారు.

# ఆకట్టుకున్న నిఖితా ఏకపాత్రాభినయం



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** ఆమె నయనాలలో భావం, ఆమె కరములలో సంగీతం, ఆమె పాదాలలో లయ, ఆమె నడకలో కథ, ఆమె ఆత్మలో నృత్యం ప్రస్ఫుటమైందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆ అభినయానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. ఆ నృత్య కౌశలానికి పరవశించిపోయారు. ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ఈ అద్భుత నృత్య ప్రదర్శన ఖైరతాబాద్ లో ఉన్న భాస్కర ఆడిటోరియంలో జరిగింది. నవ జనార్ధన పారిజాతం అనే ప్రత్యేక ప్రబంధాన్ని నర్తనశాల తరపున కుమారి సాయి నిఖిత కాటూరి ఏకపాత్రాభినయం ఎంతగానో ఆకట్టుకుంది. ఆంధ్రనాట్యం మహామహోపాధ్యాయుడు, భారత కళా ప్రపూర్ణ, పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ పునరావిష్కరించి, లిఖితరూపం ఇచ్చిన ఈ నృత్యరూపకాన్ని ఆయన శిష్యుడు గురువు కళాకృష్ణ నృత్య దర్శకత్వంలో ఈ ప్రదర్శన జరిగింది. నాలుగు భాగాలుగా నవ జనార్ధన పారిజాతాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో నర్తకి మొదట సత్యభామ కథాంశాన్ని పరిచయం చేశారు. కృష్ణుడు కోసం సిగ్గుతో కూడిన అంగీకారం, వెతుకులాట, వియోగం, చివరకు రాజీ పడటం, భక్తికి చేరుకోవడం వంటి సత్యభామ ప్రయాణాన్ని ఇందులో వర్ణించారు. దివంగత డాక్టర్ నటరాజ రామకృష్ణ సుసంపన్నం చేసిన కూర్పు నుంచి స్వీకరించినది ఇది. గురువు కళాకృష్ణ ఏకపాత్రాభినయం కోసం రూపొందించిన దీనిలో ప్రామాణికమైన ఆంధ్రనాట్యం సంప్రదాయాన్ని నిలబెడుతూ అందులోని సూక్ష్మమైన అభినయాన్ని, జతులను నర్తకి అద్భుతంగా ప్రదర్శించారు. డాక్టర్ నటరాజ రామకృష్ణ తమ అచంచలమైన పరిశోధనతో



ఆంధ్రనాట్యంను పునరుజ్జీవింపజేశారు. ఆంధ్రనాట్యం నట్టువ మేళా సంప్రదాయానికి చెందింది. ఇది తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల్లో గత రెండు వేల సంవత్సరాలుగా ప్రాచుర్యంలో ఉన్న ప్రాచీన తెలుగు శాస్త్రీయ నృత్యరూపం. ఆంధ్రనాట్యంలో ఆగమ, అస్థాన, ప్రబంధ సంప్రదాయాల సమ్మేళనాన్ని ఒకే వేదికపై, ఒకే ప్రదర్శనలో ఆవిష్కరించారు. ఇది ఏకపాత్రాభినయ నృత్యరూపం. గురువు కళాకృష్ణ, డాక్టర్ నటరాజ రామకృష్ణ ఏకైక శిష్యులు. అన్నభట్ల సత్యభామ వంటి మహానటుల నుంచి నవ జనార్ధన పారిజాతంలోని సున్నితమైన నృత్యభా వాలు, అభినయ నైపుణ్యాలు ప్రత్యక్షంగా అభ్యసించారు. అప్పటి నుంచి ఆయన సత్యభామ పాత్రకు న్యాయం చేస్తూ అభినవ సత్యభామ బిరుదును అందుకున్నారు. తన గురువు లిఖితపూర్వకంగా రచించిన అనేక భావవ్యాఖ్యానాలను లోతుగా అధ్యయనం చేశారు. వేలాది మంది విద్యార్థులకు ఆంధ్రనాట్యంపై శిక్షణ ఇచ్చారు. నవ జనార్ధన పారిజాతం (శృంగార దృశ్య దివ్య ప్రబంధం) ప్రధానంగా శృంగార రసం ఆధారంగా రూపొందిన ఏకపాత్ర నృత్యరూపకం. ఇది శ్రీకృష్ణుడు ఆయన అష్టమ భార్య సత్యభామ మధ్య జరిగిన ప్రేమగాథలోని ఒక విశిష్ట ఘట్టాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ ప్రబంధం గీతా గోవిందం అంత ప్రాచీనమైనదిగా గుర్తించబడింది.

# థామస్ కుక్ ఇండియా ఎస్ ఓ టి సి ట్రావెల్ ప్రారంభం

**- యూరప్ వేసవి 2026 సెలవులు**

**ప్రత్యేక ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌ల సమగ్ర పోర్ట్‌ఫోలియోతో వారి యూరప్ నైపుణ్యం**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ ఓమ్నిఛానల్ ట్రావెల్ సర్వీసెస్ కంపెనీ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, దాని గ్రూప్ కంపెనీ, ఎస్ ఓ టి సి ట్రావెల్, వారి యూరప్ సమ్మర్ 2026 సెలవులను ప్రకటించాయి. ఈ పోర్ట్‌ఫోలియో గ్యారెంటీడ్ డిపార్చర్‌లతో గ్రూప్ ఎస్కార్ట్ టూర్‌లను, ప్రీమియం, విలువ లేదా జేబుకు అనుకూలమైన టూర్‌లను ఎంచుకునే ఎంపికను అందిస్తుంది. కంపెనీలు తమ యూరోపియన్ పర్యటనలను వ్యూహాత్మకంగా 5 విలక్షణమైన ప్రాంతాలుగా విభజించాయి. బహుళ సందర్శనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రతి ప్రయాణం యూరప్ సంస్కృతి, వంటకాలు మరియు ప్రకృతి దృశ్యాల యొక్క కొత్త కోణాన్ని వెల్లడిస్తుంది. వ్యక్తిగతీకరించిన అనుభవాన్ని కోరుకునే కస్టమర్ల కోసం, మేము వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా సెలవులను కూడా రూపొందిస్తాము. లీనమయ్యే అనుభవాలు, ప్రత్యేకమైన గమ్యస్థానాలు, ప్రామాణికమైన వంటకాలపై దృష్టి సారించి, థామస్ కుక్ %ఓ% ఎస్ ఓ టి సి యొక్క యూరప్ టూర్స్ అజేయమైన విభిన్నత విలువను అందించడానికి రూపొందించబడ్డాయి. థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, వీసా, ఎంఐసిఈ, హాలిడేస్, ప్రెసిడెంట్ %ఓ% కంట్రీ హెడ్ రాజీవ్ కాలే మాట్లాడుతూ, ... యూరప్ భారతీయ వినియోగదారులకు శాశ్వత ఆకర్షణను కొనసాగిస్తోంది, మా కొత్త వేసవి 2026 పర్యటనలతో, దానిని ఆకర్షణీయంగా సరసమైనదిగా మార్చడంపై మేము దృష్టి సారించాము. మేము వ్యూహాత్మకంగా 5 వి లక్షణమైన ప్రాంతాలను ప్రవేశపెట్టాము, భారతీయులు యూరప్‌ను అనేకసార్లు అన్వేషించడానికి, ప్రతి ప్రాంతం యొక్క ప్రత్యేకమైన విభిన్న కోణాలను కనుగొనడానికి ప్రేరణనిచ్చాము. థామస్ కుక్‌తో యూరప్ ఉత్తమ అనుభవం కలిగి ఉందని మేము నమ్ముతున్నాము! మా విస్తృత భాగస్వామ్యాలు, అంతర్గత యాక్సెస్, అజేయమైన ధరల సౌజన్యంతో అసాధారణ అనుభవాలను రూపొందించడంలో మా నైపుణ్యం మమ్మల్ని నిజంగా వేరు చేస్తుంది. ఒప్పందాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడానికి, మా ఆకర్షణీయమైన ప్రారంభ పక్షి తగ్గింపులు ప్రారంభ బుకింగ్‌లను ప్రేరేపించడం మరియు వీసా ప్రక్రియను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. చివరి నిమిషంలో ఒత్తిడిని నివారించడానికి. ఎస్ ఓ టి సి ట్రావెల్ లిమిటెడ్, హాలిడేస్ అండ్ కార్పొరేట్ టూర్స్ అధ్యక్షుడు, కంట్రీ హెడ్ ఎస్.డి. నందకుమార్ మాట్లాడుతూ, మా యూరప్ సమ్మర్ 2026 సెలవులు ఎస్ ఓ టి సి ట్రావెల్ యొక్క ఆవిష్కరణ, విలువ, కస్టమర్ ఆనందంపై దృష్టిని ప్రతిబింబిస్తాయి. ప్రయాణ ప్రణాళికలు, చేరికల నుండి టైర్డ్ ధరల వరకు మా పోర్ట్‌ఫోలియోలోని ప్రతి అంశం నేటి ఆకాంక్షించే భారతీయ వినియోగదారుని ఆకర్షించేలా రూపొందించబడింది. యూరప్ మాకు కీలకమైన వృద్ధి చోదకంగా ఉంది. ఈ ప్రారంభం మా నాయకత్వ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించబడింది విశ్వసనీయ ప్రయాణ నిపుణుడిగా, అసాధారణ అనుభవాలను అందిస్తుంది.

# యువతలో నాయకత్వ లక్షణాలు, శారీరక దారుఢ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి

## కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్

**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** యువత నాయకత్వ లక్షణాలతో పాటు శారీరక దారుఢ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల లోధా అపార్ట్మెంట్ దగ్గర క్రికెట్ గ్రౌండ్ లో జనసేన నాయకుల యాక్టివ్ ఫిట్నెస్ టెస్ట్ – ఆదివారం ఆటవిడుపు కార్యక్రమాన్ని జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లకు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన నాయకులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు టీమ్ వర్క్, టీమ్ స్పిరిట్, బాడీ యాక్టివిటీస్ కి, మేనేజ్‌మెంట్, డిసిప్లిన్ నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువతలో ఫిట్నెస్ పై అవగాహన పెంచే దిశగా జనసేన నాయకులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల అభివృద్ధి సంక్షేమం మన ప్రభుత్వ లక్ష్యం:

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
### డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలోని పలు సమస్యలపై సంబంధిత అధికారులు, స్థానికవాసులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ... చాలా కాలంగా సురభి కాలనీలో ఎదురవుతున్న మురుగునీటి సమస్యను రెండు వారాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణపై ఆరా తీశారు. తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. త్రాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విధ్యుత్ సమస్యలు తలెత్తకుండ, విధ్యుత్ వైర్లు ఇండ్లపై వేలాడకుండా వైర్లను సక్రమంగా సరైన పద్ధతిలో సమాకూర్చాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి సూచించారు. డివిజన్‌లో దశలవారిగా మురుగు నీటి లీకేజీ సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ సూచనలు, సలహాలతో ఈ డివిజన్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డాక్టర్ ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంసీ శ్రీనివాస్, టాక్స్ ఇన్స్పెక్టర్ దీపక్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, సెక్రటరీ సి. వి భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు %ం.ఖ% చంద్రశేఖర్, ఆర్ కోదండరావ్, ఆర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, వీ. స్వరూప్, ఎలక్ట్రికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ లో ప్రతి కాలనీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాం:

### - మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, డిసెంబర్మ్ 01 (ప్రజాజ్యోతి):** యాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కాలనీ వాసులతో కలసి పాల్గొన్న మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సోమవారం కాలనీ అసోసియేషన్ వారు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగినదని, తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు, కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు, మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటు లో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీల గార్డెన్ కాలనీ అధ్యక్షులు ఫణికుమార్, అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, విశ్వనాథ్, జగదీష్, జెష్వంత్, ప్రసాద్, కేశవ్ ప్రసాద్, బుచయ్య, శ్వేత, శాంతి ప్రియ, చేతన్, గోపాల్, రాఘవ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జిగా డాక్టర్ కొరడాల నరేష్ నియామకం

### - శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ కి ములుగు జిల్లా ఇన్చార్జిగా నియామకం చేసిన సందర్భంగా శేర్లింగంపల్లి కి సంబంధించిన పలువురు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. నరేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినేపల్లి సాయికుమార్ సోమవారం డాక్టర్ కొరడాల నరేష్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేశవ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శులు దుర్గాప్రసాద్, మణి భూషణ్, జిల్లా కోశాధికారి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు వీరయ్య చారి, నర్సింగరావు, నవీన్ గౌడ్, గోపాల్ రావు శేషయ్య, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జి. అరుణ్ కుమార్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశి రెడ్డి, కూకట్ పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు సంధ్య, రజిని, కూకట్ పల్లి పార్ట్ వన్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష్ణ పటేల్, యువ మోర్చా అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అవినాష్ పటేల్, యశ్వంత్, గిరీష్, వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రిపన్ రాజు, కొట్టే వేణు, రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడని కాంగ్రెస్ ప్రభుత్వం

### 42% రిజర్వేషన్ ఇస్తానని 17 % ఇస్తూ మోసం చేసింది

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బత్తుల సిద్దేశ్వర్



**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ నుంచి 17% ఇస్తూ మోసం చేసిన రేవంత్ రెడ్డికి గుణపాఠంగా మరోసారి బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వరుని హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్, పంతుల మల్లయ్య, కాలేరు సాయిబాబా, శ్రీనివాస్, మాతరాశి, యశ్వంతరావు పటేల్, వనజ దుబ్బు, కోటి, ఆంజనేయులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓటు హక్కుతో తమ సత్తా చూపుదామని, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.

# ఘనంగా శ్రీ మహాశాస్తా అయ్యప్ప స్వామి 12 వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని అవీబీ పురం లోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణం లో కొలువైన శ్రీ మహాశాస్టా అయ్యప్ప స్వామి 12 వ వార్షికోత్సవం సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గొట్టిముక్కల దేశాల్, మేకల రమేష్, ఫాల్గుణ రావు, ఆర్ వాసు, వినోద్ కుమార్, చంద్రరావు, లక్ష్మి నారాయణ, జైరామ్, పాపారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ 1వ డివిజన్లో మిగిలి ఉన్న మంచినీటి పనులను పూర్తి చేయాలి

### సుబ్రహ్మణ్యం కాలనీ వాసులు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతిపత్రం అందించిన సుబ్రహ్మణ్యం కాలనీ వాసులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** బండ్లగూడ జాగీర్ ఒకటో డివిజన్లో మిగిలి ఉన్న మంచినీటి పనులను పూర్తి చేయాలని బండ్లగూడ జాగీర్ ఒకటో డివిజన్ సుబ్రహ్మణ్యం కాలనీ వాసులు కోరారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ సుబ్రహ్మణ్యం కాలనీలో పెండింగ్ మంచినీటి పనులను పూర్తి చేయాలని కోరుతూ సుబ్రహ్మణ్యం కాలనీ వాసులు స్థానిక నాయకులతో కలిసి సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ నోట్లో కలిసి అభివృద్ధి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హెచ్ఎం డబుల్ ఎస్ జిఎం శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.. తమ సమస్య గురించి చొరవ తీసుకున్నందుకు కాలనీ వ్యాసులు సంతోషం వ్యక్తం చేస్తూ.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్,సాగర్ గౌడ్, సురేష్ గౌడ్,హరీష్ గౌడ్, సుబ్రహ్మణ్యం కాలనీ అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వేడుకోలు

### అందరి మన్ననలు పొందిన మన్నే వెంకటయ్య

### ఈవో లావణ్య



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సుదీర్ఘకాలం పాటు జూనియర్ అసిస్టెంటు గా విధులు నిర్వర్తించి ఇటీవల కార్యనిర్వహణాధికారిగా పదోన్నతి పొందిన మన్నె వెంకటయ్య నవంబరు 30 తేదీన ఉద్యోగ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణములో వెంకటయ్య, అన్నపూర్ణ దంపతులకు ఆత్మీయ సన్మానము చేసి ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా యం. వెంకటయ్య దంపతులకు శ్రీ స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులు, అర్చకుల ఆశీర్వచహనము అందించి స్వామి వారి ప్రసాదములు, శాలువాలతొ సత్కరించి వారి సుదీర్ఘ సర్వీసులో వెంకటయ్య గారితో తమకున్న అనుబంధాన్ని అర్చక, సిబ్బంది, కార్యనిర్వహణాధికారులు, ఆలయ చైర్మన్, ధర్మకర్తలు గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యకమములో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీన్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగం శెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ్ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, శ్రీమతి కే. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, శ్రీమతి యం. రాజేశ్వరి, ఎక్స్ అఫీషియో మెంబర్ అర్చక ఎస్. అంబా ప్రసాద్ మరియు వేద పండితులు, ముఖ్య అర్చకులు, అర్చకులు, వంట స్వాములు, భజంత్రీ విద్వాంసులు, కార్యాలయ సిబ్బంది, దేవాదాయ శాఖ కార్యనివహణాధికారులు డి. ప్రవీణ్ కుమార్, పి. శ్రీనివసులు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అందరికీ ఆప్తుడిగా నిల్చి దేవస్థాన నిర్వహణలో కార్యనిర్వహణ ధికారులకు సహకారము అందించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ప్రతిష్ఠ ఇనుమడించే విధంగా, చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దాతల సహకారము పొందడంలో చొరవ చూపి తన సర్వీసులొ సిమ్హ భాగము శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ వారి సేవలోనే గడిపిన వెంకటయ్య గారికి అందరూ అభినందలు తెలుపుతూ భారమైన మనసులతొ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## దళారులను నమ్మి ప్రభుత్వ భూములు

# కొని మోసపోవద్దు

**-ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు**

**- శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**

**- తొండపల్లిలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు పరిశీలించిన తహసిల్దార్ రవీందర్ దత్**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** దళారులను నమ్మి ప్రభుత్వ భూములు కొని మోసపోవద్దని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ సూచించారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి లోని ఇందిరమ్మ కాలనీలో మిగిలి ఉన్న ప్లాట్లను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండపల్లిలోని 2008 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 163 లోని 5 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో నిరుపేదల కొరకు 176 ప్లాట్లను చేసిందు దీనిలో 148 మంది లబ్ధిదారులకు ప్లాట్లను అందించగా, ఇంకా ఎవరికీ ఇవ్వని 24 ప్లాట్లు మిగిలి ఉన్నాయని అన్నారు. మిగిలి ఉన్న ప్లాట్ లకు కొందరు దళారులు నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులకు అమ్ముతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిలో ఫ్లాట్లు ఇప్పిస్తామంటే ప్రజలు ఎవరు కొని మోసపోవద్దన్నారు. ప్రభుత్వ భూమిలో ఎంతటి వారైనా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకొని కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణా దారులపై క్రిమినల్ కేసులను నమోదు చేసి, అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాత్కు శ్రీనివాస్ యాదవ్, తొండుపల్లి మాజీ సర్పంచ్ అంజయ్య గౌడ్, నాయకులు జయసింహ, సుధాకర్ గౌడ్, బాల్ రాజ్, మల్లేష్, రవి, శ్రీకాంత్, అశోక్, భాస్కర్, పాష, మనోహర్, శ్రీపాల్, రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## కాస్మోపాలిటన్ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీలో కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన బేస్మెంట్ ఓపెన్ గ్రౌండ్ ఇప్పుడు అభివృద్ధి వెలుగులు చూస్తుందని స్థానిక ప్రజల భద్రత, సేద తీరడానికి, అవసరాలు దృష్టిలో పెట్టుకొని రూ. 15 లక్షల నిధులతో చైన్ లింక్ ఫెన్సింగ్, ముఖ్య గేట్లు, బోర్వెల్ డ్రిల్లింగ్, పవర్ బోర్ ఏర్పాటు వంటి కీలక పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అదృష్టంగా భావిస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానిక సంక్షేమ సభ్యుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం కాలనీలో కావాల్సిన సౌకర్యాల కోసం వినాయక మండపంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల కోసం అవసరమైన ఏ పని అయినా పూర్తి జరుగుతాయని ఆయన అన్నారు అనంతరం వీకర్ సెక్షన్ కాలనీ కాస్మోపాలిటన్ కాలనీ మధ్యన ఉన్న పార్క్ రహదారి పంచాయతీని పరిష్కరించినందుకు స్థానికులు కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు ఈ యొక్క ఓపెన్ ప్లేస్ లో మూత్రశాలల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపిస్తామని, ఇంకా కాలనీలో ప్రజల అవసరాల దృష్ట్యా కావలసిన సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ గోపిరెడ్డి యుగంధర్ రెడ్డి, గిరిజాల శ్రీకాంత్, వనం భాస్కర్ దిండిగాల నగేష్ గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, సయుదుద్దిన్, జైహింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, రమేష్, శ్రీఖర్, సంతోష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లను శుభ్రం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలిలి**

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**11వ,3వ డివిజన్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** రోడ్లన్నీ శుభ్రం చేసేటప్పుడు పారిశుద్ధ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 11వ డివిజన్ దర్గా ఖాలీజ్ ఖాన్, 13వ డివిజన్ సన్ డిటి ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య పనులను స్వీపింగ్ పనులు కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించకూడదని అలసత్వం వహించినట్లు తేలిక చర్యలు తప్పవు అన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు కూడా ఇండ్లలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు రోడ్లను శుభ్రం చేసే సమయంలో వాహనాలు వస్తుంటాయని వాటిని గమనించకుండా చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జవాన్లు మిర్జా టౌఫిక్,నరేందర్, రామాంజులు,వెంకటేష్, రాము, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ పోలీస్టేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

## - అభినందించిన మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి










**శామీర్ పేట్, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి)** సైబరాబాద్ కమిషనరేట్ లోని శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సోమవారం దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ (ఎమ్ హెచ్ ఏ) ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీ ర్ పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను (ఎమ్ హెచ్ ఏ) పరిగణనలోకి తీసుకుంది. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ సీసీటీఎన్ఎస్ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు పరిశీలి ంచారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక కావడంతో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డి, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.

# హైదర్ గూడలో ఘనంగా 47వ గీతా జయంతి ర్యాలీ

## పాల్గొన్న ప్రణవ భక్త సమాజం నిర్వాకులు, అయ్యప్ప స్వాములు







**రాజేంద్రనగర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం 47వ గీత జయంతి ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అయ్యప్ప స్వాములతో పాటు ప్రణవ భక్త సమాజం వారు వీరాంజనేయ స్వామి భక్త సమాజం వారు కలిసి దాదాపుగా వందమందికి పైగా భగవద్గీత తో పాటు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయానే గ్రామంలో భగవద్గీత తో పాటు భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించారు. హనుమాన్ దేవాలయం లోని గీతా జయంతి కార్యక్రమంలో పారాయణంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు 47 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, కోలాన్ సుభాష్ రెడ్డి, మోంద్ర నరసింహ, అశోక్, బర్ల మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, బజరంగ్ రెడ్డి, కొండమీద హరినాథ్, బాల సుబ్రమణ్యం, అయిలయ్య, కిట్టు, వెంకటేష్, హరినాథ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ భూమిని కాపాడండి :సిపిఐ నేతల వినతి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** గాజులరామారం సర్కిల్ లోని దేవేందర్ నగర్ లో డబల్ బెడ్ రూమ్ కి అనుకోని ఉన్న భూమి ప్రభుత్వానిదేనని గతంలో కబ్జా చేస్తే అప్పటి ఎమ్ ఆర్ ఓ గౌతమ్ కూల్చివేశారని కానీ నేడు మళ్ళీ దాన్ని కోర్ట్ ఆర్డర్ పేరుతో కబ్జాచేసారాని కానీ అది ప్రజల ఉపయోగం కోసం ప్రభుత్వం విడిచి పెట్టిందని కావున వెంటనే ఏడి సర్వే చేసి స్థలానికి కాపాడాలని నేడు ఎమ్ ఆర్ ఓ లేనందుకు వల్ల ఆర్ ఇది కలీమ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం కార్యదర్శి స్వామి,కోశాధికారి సదానంద్,జంబూ పాల్గొన్నారు

# చట్టసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల ఐక్యతను సమర్థిస్తూ రాష్ట్ర బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారిని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం జాతీయ అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా కృషి చేస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి నేటివరకు బీసీ రిజర్వేషన్ ల కోసం పాటుపడే గౌడ కులస్తులను ప్రోత్సహించాలని అభిప్రాయ పడ్డారు. చరిత్రలో గౌడ కులస్తుల సంక్షేమం కొరకు పాటు పడిన వ్యక్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి అభినందనీయమని పొగిడారు. గౌడ కులస్తులను ఉన్నత స్థానం లో చూడాలని కోరుకున్న వ్యక్తుల్లో మొదటివారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గౌడ కులస్తుల కొరకు ఆయన త్యాగ నిరతి, సేవ దృక్పథం చిరస్మరణీయమని కొనియాడారు. యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్య సాహసాలను అలవర్చుకోవాలని, ఆయన బాటలో నడవని ఈ సందర్భంగా అన్నారు

# మైలార్దేవుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ పలకరింపులు, ఆటపాట



**రాజేంద్రనగర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కలవడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. సమ్మేళనానికి హాజరైన వారికి షీల్డులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోనయ్య, శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు నాగేశ్వర రావు , గోవర్ధన్ రెడ్డి,గణేష్,చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగేశ్వర్‌రావును పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లి మాజీ వార్డ్ మెంబెర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. పి.నాగేశ్వర్ రావు గత కొని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన విషయం తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యనిచ్చిన నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో కొమ్మేపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అనైతిక సంబంధాల ద్వారా వ్యాపించే ఎయిడ్స్ ను అరికట్టాలి

**- మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించిన**

**-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, డిసెంబర్ 01,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ కళాశాల మహేశ్వరంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని చేతులు కలపడం ద్వారానో భోజనం తినడం కలిసి తినడం ద్వారానో అంటుకోదని ప్రపంచవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారందరూ అనేక రకాల అవమానాలు మాటల వలన గాయపడుతున్నారని మంచి మందుల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణ ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చుని తెలిపారు అలాగే ఎయిడ్స్ 2025 ప్రకారం యువత ద్వారా మరింత ఎక్కువ అవగాహన కార్యక్రమాలు జరగాలని డ్రగ్స్ ద్వారా,అనైతిక సంబంధాల ద్వారా వ్యాపించే ఎయిడ్స్ ను అరికట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ అధికారిని డాక్టర్ జహీదా బేగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎయిడ్స్ కి వ్యతిరేకంగా ప్రతిజ్ఞను చేపట్టారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి రెడ్డి, డాక్టర్ గోపాల్, డాక్టర్ ఉపేందర్,శ్రీదేవి, డాక్టర్ ఫర్హాద్, నరేందర్ రెడ్డి, చిన్నజీ, ప్రవళిక కుమార్, సునీత,సన్నీ పాల్గొన్నారు.

# గాజులరామారం చౌరస్తాలో పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి...

**తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలి.**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు సోమవారం గాజులరామారం చౌరస్తాలో స్థానిక ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ పూటకోక్కుల కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం ముదిరాజ్ జర్నలి స్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని .పాండురంగం, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు దొంతులు రమేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ...తన చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని తన ప్రాణాలను, కుటుంబాన్ని లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ఆనాడు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగంలో ఉండి కూడా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు వదిలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా ఘనత పోలీస్ కిష్టయ్యది అన్నారు. ఇలాంటి త్యాగధనుల జీవితాలకు కీర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన (వర్ధంతి, జయంతి )కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ఆశయాలను కూడా నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో , బండారి శ్రీధర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, కంచిగారి రాజు ముదిరాజ్,వెంకటస్వామి , సత్తయ్య ,గాజులరామారం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జీతయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**- సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా**

**- టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ సమాచారభవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు,అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, దప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

# భగవద్గీత సమాజానికి దివ్య మార్గం

**- విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చేగురి భోజిరెడ్డి**

**- ఘనంగా గీతా జయంతి మహెూత్సవం**

**- భగవద్గీతా శ్లోకాలతో మార్మోగిన చేవెళ్ల**






**చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** భగవద్గీత సమాజానికి దివ్య మార్గమనివిశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చేగురి భోజిరెడ్డి అన్నారు. గీతా జయంతి హిందూ పవిత్ర గ్రంథం భగవద్గీత పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గీతయజ్ఞం నిర్వహించారు. గ్రామ హనుమాన్ దేవాలయ కమిటీ.. విశ్వహిందూ పరిషత్, చేవెళ్ల గ్రామ గీతావాణి , మాతృశక్తి , సేవికా సమితి సభ్యులు సామూహిక భగవద్గీతా పారాయణం చేశారు. గీతావాణి కమిటీ సభ్యులు మహిళా మణులు ఏకరూప దుస్తులు ధరించి 18 అధ్యాయాల భగవద్గీత శ్లోకాలను పటించారు. కన్న పంతులు శ్రీపాద పంతులు ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణలతో గీతా యజ్ఞము, హెూమం నిర్వహించారు. హరే రామ హరే రామ రామ రామ.. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే , శ్రీ రామ జయ రామ నామ సంకీర్తనలతో చేవెళ్ల గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేగురి భోజిరెడ్డి మాట్లాడుతూ.. భగవద్గీత ఆధ్యాత్మిక వృద్ధి, స్వీయ-జ్ఞానం మరియు భక్తి ద్వారా జీవితంలోని సమస్యలకు పరిష్కారాలను అందిస్తుంది. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాదు, మానసిక రుగ్మతలు, ఆందోళనలు మరియు నిరాశలను ఎదుర్కోవడానికి నేటి సమాజానికి ఉపయోగపడే ఒక సమగ్ర మార్గదర్శిని. గీత సాక్షాత్తు శ్రీ కృష్ణ భగవానుని చేత పలకబడిందన్నారు. కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో భగవానుడు అర్జునుడికి గీతోపదేశం చేశాడన్నారు. భగవద్గీత పరమ ప్రామాణికమైన మానవ సమాజానికి దివ్యమార్గం చూపే పవిత్ర గ్రంథమన్నారు. పరమ పావనమైన గీత భగవానుని నోట వెలువడిన పుణ్య దినమైన మార్గశిర శుద్ధ ఏకాదశి రోజునే భగవద్గీత పుట్టినరోజుగా... గీతా జయంతి, గీతా యజ్ఞము చేసుకుంటున్నామన్నారు. ఈ రోజున ఆ పవిత్ర గ్రంథాన్ని సృజించినా పుణ్యం వస్తుందన్నారు. నిత్యం గీతా పఠనం ప్రభావాన్ని వర్ణించనలవి గాదన్నారు. మానవాళికి సర్వ సమస్యలకు పరిష్కారం చూపించే జగద్గురువు భగవద్గీత అనీ కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కృష్ణ భగవానుడి నామ సంకీర్తనలతో తన్మయత్వం పొందారు.

# అయ్యప్ప 18వ మహా పడిపూజ ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలోని టిఎన్ఆర్ నార్త్ సిటీ మాల్ ప్రక్కన ఈనెల 6వ తేదీన తత్వమసి సేవా సమాజం, కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, తత్వమసి సేవా సమాజం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన టిఎన్ఆర్ నార్త్ సిటీ మల్టీప్లెక్స్ ప్రక్కనగల స్థలంలో నిర్వహించనున్న 18 కలశాల మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్న నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమ నిర్వాహకులకు సూచించారు. అలాగే పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు రానున్నందున ట్రాఫిక్ సమస్య కలగకుండా సిబ్బందిని నియమించి ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి పనులను పూర్తి చేయండి



**గండిపేట్ ప్రజాజ్యోతి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటో వార్డు సుబ్రహ్మణ్యం కాలనీలోని పెండింగ్ మంచినీటి పనులను పూర్తి చేయాలని స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యేను ఆయన చొరవతో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు సుబ్రహ్మణ్యం కాలనీలోని పెండింగ్ మంచినీటి పనులను పూర్తి చేయాలని కాలనీవాసులు స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ చొరవతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిశామన్నారు. ఎమ్మెల్యే స్పందించి జలమండలి జీఎం శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. తమ సమస్య గురించి చొరవ తీసుకున్నందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ పాయింట్ ప్రధాన రహదారిలో మంచినీటి పైప్ లైన్ లీక్

## - బోయినపల్లి సెంటర్ పాయింట్ వద్ద వృథాగా పారుతున్న తాగునీరు

**బోయినపల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు పరిధిలోని సెంటర్ పాయింట్ వద్ద తాగునీటి మెయిన్ పైపులైన్ పగిలిపోవడంతో విలువైన మంచినీరు ఐదురోజులుగా వృథాగా పారిపోతోంది. ఈ కాలమంతా అధికారులు పట్టించుకోకపోవడంతో రహదారిపై నీరు అరుగులు తీస్తూ, ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు రహదారిపై ప్రవహిస్తూ నేరుగా కాలువల్లో కలిసిపోతుండటం వల్ల పరిసర ప్రాంతాలు, మిలిటరీ ప్రాంతాలకు సరఫరా కావాల్సిన నీరు వృథా అవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలమయం అయిన రోడ్డు పై ప్రవహిస్తున్న నీరు నిలిచిపోయి, గుంతలు మరింత పెద్దవిగా మారినట్లు పేర్కొన్నారు. దీనితో వాహనదారులు మాత్రమే కాకుండా అక్కడ వ్యాపారం చేసే దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. పైపులైన్ పగిలిన కారణంగా పలు ప్రాంతాల్లో నీటి సరఫరా కూడా అంతరాయం ఏర్పడింది. రహదారిపై ప్రవహిస్తున్న నీటితో మురుగు నీరు కలిసిపోయే ప్రమాదం ఉందని, దీంతో తాగునీరు కలుషితం అయ్యే పరిస్థితి ఏర్పడిందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన పైపులు వేయకపోవడం వల్ల తరచుగా పైప్‌లైన్‌లు పగిలిపోతున్నాయని, తాగునీరు నిరంతరం వృథా అవుతుండటంపై స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.



**ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంపై విమర్శలు**

ఈ ప్రాంతంలోనే నివాసముంటూ రోజూ ఇదే మార్గంలో ప్రయాణించే కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద కూడా ఈ సమస్యను పట్టించుకోకపోవడం పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులూ, ప్రజా ప్రతినిధులూ నిత్యం ఈ మార్గంలో ప్రయాణిస్తూనే సమస్యను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**అధికారులు వెంటనే స్పందించాలి**

ఐదురోజులుగా మంచినీరు వృథాగా పోతున్నా స్పందించని అధికారుల వైఖరిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగిలిన పైప్ లైన్‌ను వెంటనే మరమ్మతు చేసి తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై నిలిచిన నీటితో రాత్రి సమయంలో చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని, పాదచారులపై బురద నీరు ఎగురుతున్న ఘటనలు కూడా పెరిగిపోయాయని పేర్కొన్నారు. బోయినపల్లి సెంటర్ పాయింట్‌లో పరిస్థితి మరింత విషమించకముందే బోర్డు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయండి

## -టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్

**శామీర్ పేట్, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే – ఐజేయు ఆధ్వర్యంలో డిసెంబర్ 3న రాష్ట్ర సమాచార శాఖ ఐజేయుకమిషనర్ కార్యాలయం ముందు చేపట్టనున్న జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజ్ గౌడ్, దొంతుల వెంకట్రాంరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిసెంబర్ 3న తలపెట్టిన మహా ధర్నా కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతం నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు అత్యంత నిరాధారణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన సంక్షేమ పథకాలను సైతం తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన హెల్త్ స్కీమును, ప్రస్తుత ప్రభుత్వాలు తుంగలో తొక్కయని, టిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లు గడిచిన జర్నలిస్టులకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులకు సంబంధించి అక్రిడేషన్ పాలసీ తీసుకురావడంలో , ఆరోగ్య బీమా పథకం, వృత్తి కమిటీల పునరుద్ధరణ,



జర్నలిస్టుల భద్రత, ఇండ్ల స్థలాల మంజూరు, చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిర్లక్ష్యం వహించడంపై జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. రెండేళ్లుగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అనేక దఫాలుగా కలిసి జర్నలిస్టుల సమస్యలు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. దీని ఫలితంగానే జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు పోరాట బాట పట్టక తప్పలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి, జిల్లా స్టాఫర్ లు కృష్ణ, రవి, రామారావు, రచ్చ శ్రీనివాస్, రవికిరణ్ రెడ్డి, రామకృష్ణ, యాదగిరి, జిల్లా కమిటీ నాయకులు వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరి బాబు, రవి, శ్రీధర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట్ ప్రజాజ్యోతి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 11 డివిజన్ లోని దర్గా ఖాలీజ్ ఖాన్, 20వ డివిజన్ లోని కాళీమందిర్ జంక్షన్, 13వ డివిజన్ లోని సన్సిటీ ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను కమీషనర్ బి. శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పారిశుద్ధ్యానికి సహకరించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఐ జీ. వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు మీర్జా టౌఫీక్, నరేందర్, రామంజులు, వెంకటేష్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ గా మౌనిక బాధ్యతల స్వీకరణ

**గండిపేట్ ప్రజాజ్యోతి** నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా మౌనిక నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో చందానగర్ లో విధులు నిర్వహించినట్లు సమాచారం. కాగా తాజాగా నార్సింగి మున్సిపాలిటీలో సోమవారం నుండి గురువారం వరకు శుక్ర, శనివారంలో తాండూర్ లో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు చొరవ చూపుతానని వివరించారు.

# తలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కోనపురం మానెమ్మ నర్సింలు

## - సిపిఎం పార్టీ నుంచి నామినేషన్ దాఖలు



**చేవెళ్ల డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం తలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం అభ్యర్థి కోనపురం మానెమ్మ నర్సింలు సోమవారం నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎర్రజెండా పేదల పక్షాన పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుద్దాగు గ్రామంలో భూ పోరాటం నిర్వహించామని ఇల్లు లేని పేదల కోసం ఇళ్లస్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. తలారం గ్రామంలో అర్హులైనటువంటి వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు తదితర సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేసి వాటిని పరిష్కారం చేస్తామని వారు తెలిపారు. ఎర్రజెండా పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని ప్రజా సంక్షేమమే ఎర్రజెండా లక్ష్యమని ఎర్రజెండా తరఫున నిలబడిన నాకు తలారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, నర్సింలు, అరుణ్ కుమార్, శ్రీనివాస్, శంకరయ్య, సత్తయ్య రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వద్దే వద్దు వైన్ షాప్

## -ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని. సీతారాం
## - ప్లకార్డులతో నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**గండిపేట్ ప్రజాజ్యోతి** వద్దే వద్దు వైన్ షాప్ వద్దు జనావాసాల మధ్య నుంచి వైన్ వద్దు అంటు స్థానికుల తో కలిసి మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, బీఆర్ఎస్ నాయకులు మణికొండ మున్సిపాలిటీ మర్రిచెట్టు వద్ద నిరసన వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వైన్ షాపు, బార్ షాపు, సిటీ ఫ్రైడ్ హెూటళ్ల కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పైపు లైన్ రోడ్డు లాలమ్మ గార్డెన్, ఫ్రెండ్స్ కాలనీ కూడలిలో గల రేణుక ఎల్లమ్మ ఆలయానికి కూతవేటు దూరంలో 100 మీటర్ల సమీపములోనే రోడ్డుకు ఆవలివపు వైన్ షాపు, బార్ షాపు మరియు సిటీ ఫ్రైడ్ హెూటల్ లు ఉన్నాయని, దీంతో ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమస్య ఎదురు కావడం చుట్టు పక్కల గల స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలగజేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సోమవారం ట్రాఫిక్ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వైన్ షాపు, బార్ షాపులకు లైసెన్స్ ఇచ్చే విధానంపై స్థానిక కాలనీవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు వారి చేతకానితనాన్ని, డొల్లతనాన్ని బయట పెట్టుకున్నారు. ఈ కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉందన్న సంగతి మున్సిపాలిటీకి, ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ కు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి తెలుపడం జరిగిందన్నారు. కానీ అధికారులు బాధ్యతా రహితంగా ఈ ప్రాంతంలో వైన్ షాపు, బార్ లకు లైసెన్సులు మంజూరు చేయడం అనేది పూర్తిగా బాధ్యతా రాహిత్యమన్నారు. స్థానిక ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, వైన్ షాపు, బార్ లకు లైసెన్స్ మంజూరు చేసి స్థానిక ప్రజలను, వాహనదారులను ఇబ్బంది గురి చేసే విధంగా వాళ్ళ ఆలోచన ధోరణిని పూర్తిగా ఎండ గట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మేరకు ప్లకార్డులతో నిరసన తెలిపామన్నారు. సమస్యకు పరిష్కారం చూపకపోతే రాస్తారోకో చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జే.రామ స్వామి, యాదయ్య, సత్యనారాయణ, నర్సింహ రావు, యాదయ్య గౌడ్, మహేష్ కుమార్ లతో పాటు స్థానిక బీ ఆర్ ఎస్ నాయకులు కె. ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బుదోలు బాబు, సంగం శ్రీకాంత్, మల్యాద్రి నాయుడు, బిట్లుగా రాజు, యాలాల కిరణ్, భాను చందర్, ధర్మపురి సుమనళిని, నరేష్, శ్రీనివాస్ చారి, షాంలెట్ రేఖ, సముద్రాల రమేష్, అక్రం, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన సీనియర్ సిటిజన్లు



**గండిపేట్ ప్రజాజ్యోతి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. సోమవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. ప్రధానంగా కార్పొరేషన్ లోని సీనియర్ సిటిజన్స్ కి ఒక భవనము ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ లోని అన్ని కాలనీలు, ఓల్డ్ విలేజ్లో వాటర్ బిల్స్ చాలావరకు పెండింగ్లో ఉన్నాయి, బిల్స్ చాలా ఉండటం వలన పబ్లిక్ మొత్తం బిల్స్ కట్టడం లేదు కనుక ఎమ్మెల్యేను ఎండితో మాట్లాడి వాటర్ బిల్స్ 50 శాతం వరకు తగ్గించినట్లయితే కార్పొరేషన్ లోని ప్రజలందరూ కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కిస్మత్పూర్ లో 155 ఎకరాలు గవర్నమెంట్ వాళ్లు స్వాధీనం చేసుకొని ఐటీ పార్కుకు అప్పజెప్పడానికి చూస్తున్నారు. దానిలో ఒక ఐదు ఎకరాల స్థలాన్ని కార్పొరేషన్ కు అందించినట్టయితే దానిలో ఒక వాకింగ్ ట్రాక్ మినీ స్టేడియం మరి స్పోర్ట్స్ యాక్టివిటీస్ కు ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీనియర్ సిటిజన్స్ కి ఎక్కడైనా స్థలం చూసి వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అలాగే వాటర్ డిపార్ట్మెంట్ ఎండీతో మాట్లాడి వాటర్ బిల్స్ విషయంలో తగ్గించేలా చూస్తానని చెప్పారు. కిస్మత్పూర్ కు చెందిన ల్యాండ్ విషయంలో స్పోర్ట్స్ కు కూడా అధికారులతో మాట్లాడి చేసేలా చూస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు శివరాం రెడ్డి, ఆనంద్ రెడ్డి, కామేశ్వరరావు, కృష్ణారావు, మల్లన్న, శ్యాములు గౌడ్, జానకి రాములు, ఎన్ రామలింగం, బాపిరెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం వెంటనే స్పందించిన బాలల హక్కుల కమిషన్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులుసంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు. ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలుతరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి: పాఠశాలలో సీసీ కెమెరాలు లేవుచిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్రూమ్ సదుపాయాలు దాదాపు లేవుచిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడంఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ హెచ్ ఓతో చర్చ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలు తరువాత కమిషన్ సభ్యులు జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు. సరిత హెచ్చరిస్తూ"ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం" అని అన్నారు. అధికారుల హాజరు సమగ్ర విచారణ మొదలు ఈ పరిశీలనలో డిఈఓ, డీసీపీయూ, సి డబ్ల్యూ సి సభ్యులు, ఎం ఈ ఓ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్కూల్ నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు. స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వెంకటేష్ స్వామి నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



**మహేశ్వరం, డిసెంబర్ 01, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో పోలే మౌని వెంకటేష్ స్వామి అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ వినోద్ గురు స్వామి తంత్రి కరకములము చేత అయ్యప్ప మహా పడిపూజ అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్ బోద యాదగిరి రెడ్డి, వై శివకుమార్ గౌడ్,రావిరాల సన్నిధానం గురు స్వాములు సన్నిధానం స్వాములు మహిళలు భక్తులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం తీసుకోవడం జరిగింది.

## బాకారం నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ యోగేష్ గౌతమ్



**మొయినాబాద్,డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని బాకారం నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ సందర్శించారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్న కారణంగా అందుకనుగుణంగా అధికారులు వ్యవహారించాలని సూచిచారు. లోటుపాట్లకు తావు లేకుండా పర్యవేక్షించాలన్నారు. ఆయనతో పాటు చేవెళ్ల ఏసీపీ కిషన్, మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు విద్యా వాలంటీర్ ను ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**గండిపేట్ ప్రజాజ్యోతి** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. అల్జాపూర్ ప్రథమ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మణికొండ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి గుర్తించి తన వంతుగా సేవ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు తరగతుల విద్యార్థులందరికీ ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడం సవాళ్లతో కూడిన పనిగా మారడమే కాక,ఆ ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నప్పుడు పాఠశాలలో బోధనా కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంటోందన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ప్రయోజనార్థం రామకృష్ణారెడ్డి తన స్వంత ఖర్చులతో ఒక వాలంటరీ టీచర్ను నియమించారు. ఆ వాలంటరీ టీచర్కు ఐదు నెలల గౌరవ వేతనానికి అవసరమైన నిధులను వ్యక్తిగతంగా రామకృష్ణారెడ్డి సమకూర్చి, సోమవారం నుంచే విధుల్లో చేరేందుకు అనుమతి పత్రాన్ని పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు సంజీవరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, సీనియర్ నాయకులు శ్రీరాములు, బషీర్, శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జనావాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలు వద్దని పెద్దకమేల చిన్నకమేల ప్రజల ఆందోళన

### - మద్యం దుకాణం వెంటనే తరలించాలని డిమాండ్ రహదారిపై బైఠాయించి నిరసన



**బోయిన్ పల్లి, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి లోని చిన్నకమేల, పెద్దకమేల ప్రాంతాలకు చెందిన ప్రజలు సోమవారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. చిన్నకమేల కళ్ళు కాంపౌండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం మూలంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంటూ దుకాణాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర పరిస్థితులు నెలకొనే అవకాశం ఉండటంతో స్థానిక మహిళలు, చిన్నారులు, యువకులు పెద్ద సంఖ్యలో రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. తమ బస్తీకి వెళ్లే రహదారుల పక్కనే మద్యం దుకాణం ఉండటం వల్ల మహిళల భద్రత లోపిస్తుందని, విద్యార్థులు, చిన్నారులు అసౌకర్యానికి గురవుతున్నారని ఆందోళనకారులు తెలిపారు. దుకాణం సమీపంలోనే ప్రార్థనా మందిరాలు, పాఠశాలలు, నివాసాలు ఉండగా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ ఎలా అనుమతి ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ మద్యం దుకాణాన్ని తొలగించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని ప్రజలు హెచ్చరించారు. సమాచారం అందుకున్న వెంటనే తిరుమలగిరి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఉద్రిక్తత పెరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సాక్షిగా కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 మంది



**బోయిన్ పల్లి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ నియోజకవర్గంలో భారీగా రాజకీయ చేరికలు కొనసాగుతున్నాయి. సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రసూల్‌పుర ఇందిరమ్మనగర్‌కు చెందిన యండి అబ్బు, నాగేష్, షరీఫ్, పాండు, వెంకటయ్య, సంతోష్‌తో పాటు వార్డ్%-%3 సిక్? విలేజ్ డబుల్ బెడ్‌రూం ప్రాంతం నుంచి మోపతి స్వప్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ, వాటి అమలులో పారదర్శకతను పాటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతోనే ఇతర పార్టీలకు చెందిన నాయకులు%-%కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చేరుతున్నారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతోనే ఈ చేరికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కొత్తగా చేరిన వారిని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆహ్వానించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విశాలంగా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, నరేష్, తౌఫిక్, రఫిక్, శ్రీనివాస్, మల్లేష్, మహేష్, ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పనులను వేగవంతగా పూర్తి చేయాలని

### -గ్లోబల్ సమ్మిట్ కు అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి
### - ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన
### - ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక
### - రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్



**మహేశ్వరం, నవంబర్ 01, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పూర్తి కానీ పనులను వేగవంతగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు.
సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డిజి డి.ఎస్.చౌహాన్ లతో కలిసి అన్ని విభాగాల హెచ్ ఓ డి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వివిధ దేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నీ రకాల సదుపాయాలను కల్పించాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తమకు కేటాయించిన పనులను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఇంటర్నెట్ సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెలిప్యాడ్లు, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మెడికల్ సిబ్బందితో అవసరమైన వద్ద శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ కు వివిధ ప్రాంతాల నుండి దేశాల నుండి డెలిగేట్స్ వస్తున్న సందర్భంగా విమానాశ్రయం నుండి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతం వరకు రోడ్లు పరిశుభ్రంగా ఉండాలని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతంలో పారిశుద్ధ్యం చేపట్టాలని చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, రోడ్లపై ఎక్కడ ఎలాంటి చెత్త లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిపక శాఖ అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావివ్వకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

### -అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
### -జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
### -టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య
### -సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్, శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.



## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దాసరి హరి చందన ,అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి తో కలసి పాల్గొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ కేటాయింపు, ప్యారడైజ్ నుండి బోయిన్ పల్లి,జేబియస్ నుండి శామీర్ పేట్ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం వల్ల ఇళ్ళు, స్థలాలు కోల్పోతున్న వారికి మెరుగైన పరిహారం గురించి జిల్లా కలెక్టర్ తో వారి కార్యాలయంలో చర్చించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం తో మాట్లాడి మెరుగైన పరిహారం ఇప్పిస్తానని, అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందేలా చూస్తానని చెప్పారు.

## కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ దివేది ను హృదయపూర్వక కలిసిన సరిత



**బోయిన్ పల్లి, డిసెంబరు 01. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అర్వింద్ కుమార్ జీ ని కాంగ్రెస్ సీనియర్ లీడర్ వార్డ్07 కు చెందిన ఎన్. సరిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె చిన్ని కమేళా వార్డ్%-%07 పరిధిలో నాలా ఎన్‌క్రోచ్‌మెంట్ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే చిన్న కమేళా ప్రాంత ప్రవేశద్వారం వద్ద, ఆలయానికి సమీపంలో మద్యం దుకాణం ప్రారంభించేందుకు స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని సీఈఓ దృష్టికి తీసుకెళ్లి, ప్రజల అభ్యంతరాలకు పూర్తి మద్దతు తెలుపుతూ దుకాణాన్ని అనుమతించవద్దని కోరారు. ప్రాంత ప్రజల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రత ప్రశాంతతకు విఘాతం కలిగించే చర్యలను అడ్డుకోవాలంటూ సరిత కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని, శ్రవణ్ , చంటి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నామినేషన్ల సందడి

**- సర్పంచ్ స్థానాలకు 58, వార్డు సభ్యుల స్థానాలకు 294 నామినేషన్లు**



**చేవెళ్ల డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):** చేవెళ్లలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. పల్లెల్లో ఎన్నికల వాతావరణం నెలకొనగా, సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. నామినేషన్లు 3 న తేదీన ముగియనుండడంతో రెండవ రోజు నామినేషన్లు ఊపందుకున్నాయి. చేవెళ్ల మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలకు రెండవ రోజు సర్పంచ్ స్థానాలకు 58 నామినేషన్లు, 218 వార్డు సభ్యుల స్థానాలకు 294 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 3 న చివరి రోజు కావడంతో నామినేషన్లు పెరిగే అవకాశం ఉందని ఎంపీడీవో హిమ బిందు తెలిపారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయం

**- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి**
**- గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం**
**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**







**తలకొండపల్లి డిసెంబరు 01 (ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునితా ప్రభాకర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డికి మద్దతు తెలిపారు. అనంతరం గ్రామంలోని ఫలు దేవాలయాలలో సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై గ్రామ విధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పడకల్ గ్రామంలోని పంచాయతీకి కార్యాలయంలో ఎర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పడకల్ సర్పంచ్ అభ్యర్థిగా డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలాలు ఎమ్మెల్యేతో కలిసి సమర్పించారు. అనంతరం నాయకులు ఎర్పాటు చేసిన సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలించాలనీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎ-ర్పడిన 48గంటల్లోనే ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. తలకొండపల్లిలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షులు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు వేగంగా కొనసాగుతున్నాయి



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** మర్పల్లి మండలం కొంశేట్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మన్నే సుధాకర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆనందం, మండల మైనారిటీ విభాగం మాజీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ తదితరులు తమ అనుచరులతో కలిసి మొత్తం వందమందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో కొత్తగా చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విశ్వాసం పెరగడంతో ప్రజలు భారీగా బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తారని అభినందించారు. కార్యక్రమంలో మర్పల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మోమిన్ పేట్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండలం గ్రామ పంచాయతీ, వెల్చాల గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపుతూ, వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఎం పి డి ఓ సృజన సాహిత్య, తాసిల్దార్ రవీందర్ , ఎంపీ ఓ యాదగిరి పంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు



# 9 గంటల వరకు డ్యూటీ నిర్వహిస్తున్న తపాలా సిబ్బంది



**మోమిన్ పేట్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )** మోమిన్ పెట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో సర్పంచ్ వార్డు మెంబర్ నామినేషన్ లో భాగంగా అవసరమైన పత్రాలు అకౌంట్ వివరాలు సేకరణ పనులు వేగవంతం చేయడానికి తపాలం శాఖ సిబ్బంది ప్రత్యేకంగా సహకరిస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల కొరత ఉన్నందున అదనపు భారం తీసుకొని సాధారణ పని సమయాన్ని దాటి రాత్రి 9 గంటల వరకు డ్యూటీ నిర్వహిస్తున్నాం అని తెలిపారు గ్రామ ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి చేరుకునే విధంగా తపాలా సిబ్బంది శ్రమించారు ఉద్యోగులు తక్కువ ఉన్న కూడా సేవలో ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేయడం గ్రామస్తులు తపాల సిబ్బందిని అభినందిస్తున్నారు సర్పంచ్ వార్డ్ మెంబర్లకు అవసరమైన డాక్యుమెంట్లు సమయానికి పూర్తి కావడంతో తపాల శాఖ పాత్ర ముఖ్యమైందని అభిప్రాయపడుతున్నారు ప్రజల సేవ కోసం రాత్రి వరకు నిలబడి పనిచేసే తపోల బి సంగమేశ్వర్ ఎస్ పి ఎం వి చరణ్ జై అనిల్ కుమార్ పి అనిల్ కుమార్ బి సూరిబాబు రచ్చ సాయి వారి కృషిని పలు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు



# అనాధలకు చేయూత అందిస్తున్న అమ్మ నాన్న ఫౌండేషన్



**కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :** సమాజంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు , అనాథ వృద్ధులు , వికలాంగులు తదితర వారికి అమ్మానాన్న ఫౌండేషన్ చేయూత అందిస్తుందని ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తెలుపుతూ సోమవారం కొడంగల్ నియోజకవర్గం కోస్గి మున్సిపల్ కేంద్రంలో ఓ వృద్ధురాలు భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఎక్కడపడితే అక్కడే అన్నట్టుగా ఉండడంతో కోస్గి పట్టణానికి చెందిన ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఫోన్ ద్వారా అమ్మానాన్న ఫౌండేషన్ వారికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ స్పందించి వృద్ధురాలికి కటింగ్ చేసి స్నానం చేయించి నూతన వస్త్రాలు అందజేయడంతో ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మరియు పట్టణానికి చెందిన పలువురు అమ్మానాన్న ఫౌండేషన్ వారి మీ అభినందించారు . ఫౌండేషన్ తరపున ఆ వృద్ధురాలి కావలసినవి అందజేస్తామని ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తెలిపారు. సమాజంలో ఎక్కడైనా సరే అనాధ పిల్లలు, వృద్దులు, వికలాంగులు తదితరులు ఎవరైనా సరే తమ ఫౌండేషన్ నంబర్ 6304199466 నంబర్ కు సమాచారం తమ ఫౌండేషన్ ద్వారా తగిన సహాయం చేస్తామని తెలిపారు .



# గ్రామపంచాయతి 2వ విడత ఎన్నికలపై పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న 2వ విడత గ్రామపంచాయతి ఎన్నికలను నిర్మలంగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణలోనూ, నామినేషన్ల పరిశీలన ప్రక్రియలోనూ పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ఎన్నికల నిర్వహణలో ప్రతి చర్య పకడ్బందీగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతల నిర్వ హణ, వెబ్‌కాస్టింగ్ వంటి కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలె క్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా పూర్తిచేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య విధానంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వచ్చిన ఎన్నికల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించడంతో పాటు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా అందజేశామని చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అదనంగా, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి పారదర్శకతను పెంచుతున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహర, ట్రెయినీ కలెక్టర్ హార్స్ చౌదరి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ రమేష్ కుమార్, అదనపు కలెక్టర్ సుధీర్, డిపిఓ జయసుధ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాలు గురువారం జరగ్గా, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వరుసగా రెండు మండలాలలో పాల్గొన్నారు. మొదటగా మోమిన్‌పేట్ మండలం మోరంగపల్లి గ్రామంలో పార్టీ తరఫున బలపరి చిన అభ్యర్థి ఎస్. అరుణ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. అనంతరం వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామంలో బిఅర్ఎస్ అభ్యర్థి ఇందిరమ్మ నారెగూడెం నామినేషన్ కార్యక్రమంలో డా. ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, పార్టీ అభ్యర్థులు విజయం సాధించి స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం బిఅర్ఎస్ ను మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు.

# రాజకీయాలకు సోషల్ మీడియా వేదికైతే చర్యలు తప్పవు

## -రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఎవరిని వదిలిపెట్టం!

## యాలాల్ ఎస్సై విట్టల్ రెడ్డి



**యాలాల్ డిసెంబర్1 ప్రజా జ్యోతి:-** ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు, యువకులు, వాట్సప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్,వంటి సోషల్ మీడియా వేదిక మార్చుకుని ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని యలాల్ ఎస్సై విట్టల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రం ఉపయోగించుకోవాలి తదుపరి సోదరభావంతో మెలగాలని సూచించారు. అనవసరంగా ఒక వర్గం మీద మరొక వర్గం వారు రెచ్చగొట్టే విదంగా వ్యాఖ్యలు చేసు కోవడం మంచి పద్ధతి కాదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి తప్పిదాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రశాంతంగా శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని సూచించారు.